TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 351 | సోమవారం 28-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## రేవంత్‌పై బీఆర్ఎస్ నేతల అక్కసు: చామల

**బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనని స్పష్టమైంది: మేడిపల్లి**

న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 27: దేశవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్కసుతో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు ఏదైనా డ్రామా చేస్తుంటే.. మధ్యలో క్యారెక్టర్ ఆర్టిస్టుల్లా జగదీశ్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి హడావుడి చేస్తుంటారని ఎద్దేవా చేశారు. ఆదివారం ఢిల్లీలో చామల మాట్లాడుతూ.. కేసీఆర్‌తో పోలిస్తే వందరెట్లు ఎక్కువగా సామాజిక న్యాయం, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేరు కాదంటూ తాము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నామని, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ వ్యాఖ్యలతో ఇది మరోమారు స్పష్టమైందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సీఎల్పీ మీడియా హాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎసకు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని, ప్రజలు దీనిపై ఆలోచన చేయాలన్నారు.

## పత్రికలు, టీవీల్లో 25శాతం నేర వార్తలే..

**మానవ సంబంధాల బలోపేతానికి సాహితీవేత్తలు కృషి చేయాలి**

**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్**

**సినారె సాహిత్య పురస్కారాల ప్రదానం**

**భువనగిరి టౌన్, జూలై 27:** దినపత్రికలు, టీవీ చానళ్లలో ప్రతి రోజు 25శాతం నేర వార్తలే ఉంటున్నాయని.. మద్యం, ప్రేమ, భూమి వివాదాలతో జరుగుతున్న నేరాలే అధికమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ అన్నారు. ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో భువనగిరిలో నిర్వహించిన సినారె సాహిత్య పురస్కార ప్రదానోత్సవానికి జస్టిస్ లక్ష్మణ్ ముఖ్య అతి?థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మితిమీరి మద్యం సేవించడం, డ్రగ్స్ తీసుకోవడం, వివాహేతర సంబంధాలు, ప్రేమ వివాహాలు, భూ కబ్జాలు తదితర కారణాలతో నేరాలు పెరుగుతుండటం శ్రేయస్కరంకాదన్నారు. సాహితీవేత్తలు, కవులు తమ రచనల ద్వారా మానవ సంబంధాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## ఎరువుల కొరత సృష్టిస్తున్న కాంగ్రెస్

**మంత్రుల అండతో బ్లాక్‌కు తరలిస్తున్న నాయకులు : రాంచందర్‌రావు**



గద్వాల, జూలై 27: 'కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల కొరతను సృష్టిస్తోంది. మంత్రుల అండతో నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9 లక్షల టన్నుల యూరియా అడిగితే కేంద్రం 12 లక్షల టన్నులకుపైగా కేటాయించింది. అయినా రైతులు ఎందుకు ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఖమ్మంలోనే చర్చించేందుకు సిద్ధం' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సవాల్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పర్యటించిన ఆయన.. కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగు నీరు, పెట్టుబడి సహాయం, ఎరువులను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధాని మోదీ హయాంలో రైతులకు అవసరమైనన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు ఉందని ప్రభుత్వాన్ని నిలదీశారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల విద్యార్థినులను రాంచందర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీ డీకే అరుణ ఉన్నారు.

## ఉగ్రవాదులకు ఎక్కడా సురక్షిత చోటు లేదు

**ఆపరేషన్ సిందూర్ నిరూపించింది.. దేశవ్యాప్తంగా కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది**

**- చోళుల కాలం స్వర్ణయుగం - ప్రజాస్వామ్య పాలన వారిదే: మోదీ**



**చెన్నై, జూలై 27 :** "మన సార్వభౌమాధికారంపై దాడి జరిగితే భారత్ ఎలా స్పందిస్తుందో ఆపరేషన్ సిందూర్ ఈ ప్రపంచానికి చూపింది. దేశవ్యాప్తంగా కొత్త మేల్కొలుపు, కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులు, శత్రువులకు ఎక్కడా సురక్షితమైన చోటు లేదని నిరూపించింది" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన అరియలూరు జిల్లా గంగైకొండ చోళపురంలోని బృహదీశ్వరాలయ ప్రాంగణంలో నిర్వహించిన మొదటి రాజేంద్ర చోళుడి ఆడి తిరువాదిరై (ఆషాఢ ఆరుద్ర) జయంత్యుత్సవాలు, బృహదీశ్వరాలయ శంకుస్థాపన సహస్ర వార్షికోత్సవాలు, రాజేంద్రచోళుడు ఆగ్నేయాసియా దేశాలపై జరిపిన దండయాత్ర సహస్ర వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడు తూ.. చోళులు సైనిక సంపత్తిలో కొత్త పద్ధతులు, కొత్త రకం ఆయుధాలను ఉపయోగించేవారని, ఆ రీతిలోనే ప్రస్తుతం తమ ప్రభుత్వం కూడా ఆయుధాలను స్వయంగా తయారుచేసి శత్రువులను మట్టుబెట్టేందుకు ఉపయోగిస్తుందని చెప్పారు. చోళచక్రవర్తుల పరిపాలన భారతదేశపు స్వర్ణయుగాలలో ఒకటని, ప్రజాస్వామ్యానికి జన్మనిచ్చింది చోళరాజులేనని అన్నారు. ప్రజాస్వామ్యం అంటేనే బ్రిటన్ మాగ్నా కార్టా గురించి మాట్లాడుతుంటారని, వాస్తవానికి అంతకుముందే చోళసామ్రాజ్యంలో 'కుడ వోలై' పద్ధతి (కుండలో అభ్యర్థుల పేర్లున్న తాటి ఆకుల్లో ఒకదాన్ని తీయడం)లో ప్రజాస్వామ్యం వెల్లివిరిసిందని చెప్పారు. బృహదీశ్వరుడి పాదాల వద్ద కూర్చునే భాగ్యం తనకు లభించిందని, ఆ సందర్భంగా 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం, దేశ పురోగతి కోసం ప్రార్థించానని చెప్పారు. ఇతర దేశాల నుంచి బంగారం, వెండి తీసుకొచ్చిన చాలామంది రాజులు గురించి మనకు తెలుసని, అయితే రాజేంద్రచోళుడు మాత్రం గంగాజలాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. బృహదీశ్వరాలయ సందర్శనకు వచ్చిన తాను కూడా కాశీ నుంచి గంగాజలాన్ని ఆవుడయార్ (పరమేశ్వరుడికి)కు సమర్పించేందుకు తీసుకురావడం అదృష్టంగా భావిస్తున్నా న ని ఆయన చెప్పారు. కాగా, రాజేంద్ర చోళుడిని భావితరాలవారు స్మరించుకునే ఆ చక్రవర్తి రూపం ఉన్న ప్రత్యేక నాణేన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు.

## బీజేపీలోకి వచ్చేందుకు ప్రయత్నించడం లేదు

**నా రాజీనామా ఆమోదంలో పెద్ద కుట్ర: ఎమ్మెల్యే రాజాసింగ్**



హైదరాబాద్ సిటీ, జూలై 27 : తాను మళ్లీ బీజేపీలోకి రావడానికి ప్రయత్నిస్తున్నానని, అమిత్ షా తనకు ఫోన్ చేశారని జరుగుతున్న ప్రచారం నిజం కాదని ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. తన రాజీనామాను అధిష్ఠానం ఆమోదించడంలో పెద్ద కుట్ర జరిగిందన్నారు. కొంత మంది దొరలు తన గురించి తప్పుడు సమాచారాన్ని ఢిల్లీ పెద్దలకు పంపారని ఆరోపించారు. తెలంగాణ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, బీజేపీకి ఎవరి వల్ల నష్టం జరిగిందో కేంద్రం పెద్దల దృష్టికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నానని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మంచి రైటర్ అని.. తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలంటే ఫైటర్ కావాలని రాజాసింగ్ పేర్కొన్నారు. తాను పదకొండేళ్లుగా పార్టీలో ఉన్నానని, మూడోసారి గెలిచినప్పటికీ మొదట ఎక్కడ ఉన్నానో ఇప్పుడూ అక్కడే ఉన్నానని తెలిపారు. చాలా బాధతో పార్టీని వీడానని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితిపై అధిష్ఠానం ఐబీతో నివేదిక తెప్పించుకోవాల్సిన అవసరముందన్నారు.

## స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు

**నేటి మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ**



**ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర.. బిల్లులు కేంద్రం వద్ద..**

**ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించి నిర్ణయం?**

**కులగణన, రేషన్‌కార్డుల పంపిణీ, యూరియా నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**

**కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక అందితే దానిపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ**

**ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం!**

**హైదరాబాద్, జూలై 27:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ.. దీనికి ముడిపడి ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సోమవారం మంత్రివర్గ భేటీలో కీలక చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సెక్షన్ 285(ఎ)ను సవరిస్తూ గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ రాజ్‌భవన్‌లోనే ఉంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లులపై ఏ నిర్ణయమూ వెలువడలేదు. మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయింది. ఏడాదిన్నరకు పైగా స్థానిక ఎన్నికలు జరగక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. వీటన్నింటి నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం చర్చించనున్నట్టు తెలిసింది. రిజర్వేషన్ల విషయంలో జాప్యం జరుగుతుండటంతో.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయమేదైనా తీసుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇక కులగణనపై అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ.. ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక అందించింది. దీనిపై మంత్రివర్గ భేటీలో చర్చించి.. నివేదికలోని వివరాలను వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది. ఈ అధ్యయనంలో వెల్లడైన వివరాలు, కులాల వారీగా ఇచ్చిన ర్యాంకులను బట్టి ఏయే చర్యలు తీసుకోవాలనేదానిపైనా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. పలు ప్రభుత్వ శాఖల్లో కొన్ని పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, తగినంత సరఫరా చేయడం లేదని ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అవసరానికి తగిన మేర యూరియా ఇవ్వడంలేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ క్రమంలో అసలు రాష్ట్రానికి ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎంతెంత యూరియా అవసరం? ప్రస్తుత ఖరీఫకు కేంద్రం ఎంత కేటాయించింది? ఇప్పటివ రకు ఎంత సరఫరా చేసింది? యూరియా నిల్వల విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటన్న అంశాలపై మంత్రివర్గం సమీక్షించనున్నట్టు సమాచారం. సాగునీటి ప్రాజెక్టు లు, సీతారామ ప్రాజెక్టు సవరించిన అంచనాలపై చర్చించనున్నట్టు తెలిసింది. మంత్రివర్గ భేటీకి ముం దే నివేదిక అందితే దానిపైనా లోతుగా చర్చించనున్నట్టు తెలి సింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వానలు, జలాశయాల్లో నీటి నిల్వ, కొత్త రేషన్‌కార్డులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుసంధా నం, మైనింగ్ శాఖలో కీలకమైన సీనరేజీ చార్జీల్లో పలు మా ర్పులు, అధునాతన గోశాలల నిర్మాణంపై మంత్రివర్గంలో సమీక్షించనున్నారు. పటాన్‌చెరు సిగాచి పరిశ్రమ ప్రమా దంపై విచారణ కమిటీ తాజాగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, దానిపై చర్చించే అవకాశం ఉందని తెలిసింది.

## సీఎం రమేశ్ చెప్పేవన్నీ అబద్ధాలే: జగదీశ్ రెడ్డి



హైదరాబాద్, జూలై 27 బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని సీఎం రమేశ్‌ను కలిసి దేవురించాల్సిన అవసరం తమకు లేదని, బీజేపీ పెద్దలతో మాట్లాడేంత సీన్ ఆయనకు ఉందా? అని మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం రమేశ్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, బ్రోకర్లు మాట్లాడితే పట్టించుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీ తెలంగాణకు పనికొచ్చే పార్టీ కాదని, ఇక్కడ టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేస్తే.. బీఆర్ఎస్ ఎందుకు కలుస్తుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలముందు బీజేపీతో పొత్తు పెట్టుకుందామంటేనే.. కేసీఆర్ ఒప్పుకోలేదని, ప్రాణంపోయినా ఆ పార్టీతో పొత్తు ఉండదని తమతో చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జైపాల్‌రెడ్డి ఎన్నడూ పాల్గొనలేదని, రేవంత్‌వ్యాఖ్యలు శుద్ధ అబద్ధాలని పేర్కొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిది అవివేకం

**రాష్ట్రానికి యూరియా కేటాయింపులు 9.80 లక్షల టన్నులే**

**ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారు: తుమ్మల**



హైదరాబాద్/కొత్తగూడెం, జూలై 27 : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రానికి 9.80లక్షల టన్నుల యూరియానే కేంద్రం కేటాయించగా.. 12లక్షల టన్నులు సరఫరా చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అవివేకానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి.. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదారి పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి కావాల్సినంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు నెలాఖరులోగా 3 లక్షల టన్నుల యూరియాను కేటాయించాలని కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాకు గతంలోనే లేఖ రాశామని గుర్తు చేశారు.



## టీమిండియా అద్భుత పోరాటం

**శతక్కొట్టిన గిల్, జడేజా, సుందర్**

**ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు డ్రా**

బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్. దీనికి తోడు సున్నాకే రెండు వికెట్లు ఫట్. ఈనేపథ్యంలో టీమిండియా గెలుపు కాదు కదా.. కనీసం డ్రా కూడా అసాధ్యమేనేమో అనిపించింది. కానీ పోరాడితే పోయేదేముందనే కసితో బరిలోకి దిగిన టీమిండియా అబ్బురపరిచింది. కెప్టెన్ గిల్ తన అసాధారణ ఆటతీరుతో సిరీసలో నాలుగో శతకం సాధించగా, రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్ సెంచరీ సమీపంలో నిలిచింది. ఇక జడేజా-సుందర్‌లు రెండు సెషన్ల పాటు నిలిచి అజేయ సెంచరీలతో ఓటమి నుంచి కాపాడారు. వీరి పోరాటంతో మ్యాచ్ గ్రేట్ ఎస్కేప్ రీతిలో చరిత్రాత్మక డ్రాగా ముగిసింది. దీంతో తమదే విజయమనే ధీమాలో ఉన్న ఇంగ్లండ్‌కు దిమ్మ తిరిగింది. ఈ అలుపెరుగని పోరాటంతో యువ కెప్టెన్ గిల్ ఆధ్వర్యంలోని నయా భారత్‌ను తక్కువ అంచనా వేయరాదని ప్రత్యర్థి జట్లకు చాటి చెప్పింది.

## యూరియా బాధ్యత ప్రభుత్వానిదే..



**రైతులు ఆందోళన చెందవద్దు: భట్టి**

**అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దాలి: మంత్రి తుమ్మల**

**ఆగస్టు 15 లోగా ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ: మంత్రి పొంగులేటి**

**కొత్తగూడెం, జూలై 27:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం చారిత్రాత్మకమైందన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎంతోపాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్‌లు దురిశెట్టి అనుదీప్, జితేష్ పాటిల్ సమీక్షించారు. 2 జిల్లాలో వర్షాభావం, గోదావరికి వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చారిత్రాత్మక 'ఇందిరమ్మ ఇల్లు' పథకంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేసే బాధ్యత సర్కారుదేనని రైతులు ఆందోళన చెందొద్దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా తక్కువ ఉన్నదని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో పలు ప్రాంతాలు వర్షాలు, వరదల వల్ల.. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నదీ ప్రవాహంతో ముంపునకు గురవుతుందన్న తుమ్మల.. ఇటువంటప్పుడు అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అధికార యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15 నాటికి ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వచ్చే నెల 10న బోనాల పండుగ



**తొవ్వ, కేసముద్రం, జూలై 27:**
కేసముద్రం స్టేషన్ పరిధిలో వచ్చేనెల 10న బోనాల పండుగ నిర్వహించనున్నట్లు.. బొడ్రాయి ముత్యాలమ్మ గుడి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జాటోత్ హరిష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.కేసముద్రం లక్ష్మీ సాయి గార్డెన్లో ఆదివారం మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలతో బోనాల పండుగకు సన్నాక సమావేశం జాటోత్ హరీష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహాలు ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు హరీష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో కొన్నేళ్లుగా శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న ముత్యాలమ్మ బోనాల పండుగను పండితుల సూచనలతో ఆగస్టు 10న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామంలోని అన్ని వర్గాలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ లు కన్న యాకయ్య, అల్లం రమా - నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ గుగులోత్ సునీత- వీరు నాయక్, ఆగే వెంకన్న,ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, ఏఎంసీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, వోలం రమేష్, వోలం శ్రీనివాస్, భూమాటి పురుషోత్తం, ముత్యాల శివకుమార్, చిలువేరు సమ్మయ్య గౌడ్, ముల్క మురళి, పోలేపల్లి నాగరాజు, తరాల వీరేష్, పోలేపల్లి యాకుబ్ రెడ్డి, బిర్రు వెంకన్న,మహమ్మద్ రఫీ, తాజుద్దీన్, గుడిపల్లి రాజేష్, గొట్టం సుభాష్, లక్ష్మీ నారాయణ, తరాల సుధాకర్, బోడ విక్కీ, బానోత్ దేవేందర్, గుగులోత్ బద్రు, మలోత్ శ్రీను, బచ్చు పరమేశ్వర్, తరాల వెంకన్న, డోజర్ వెంకన్న, అన్నపూర్ణ శ్రీహరి, శ్రీరాములు, భీమ నాయక్,రేవంత్, రవీంద్ర చారి, జలంధర్, జలంపల్లి సుధాకర్, శ్రీను, భీమా, రమేష్, విజయ్, లింగాల రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరుట్ల మాజీ సర్పంచ్**

**- కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు - రావుల బాషా**

**తొవ్వ, ఇబ్రహీంపట్నం, 27 జూలై**
మంచాల మండలంఆరుట్లగ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఇందిరమ్మ కమిటీసభ్యులఆధ్వర్యంలోఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ది దారులుతవిటీయాదయ్యముదిరాజ్ కంబాల పల్లి బుగ్గరాములుఅలువల లక్ష్మమ్మ ఇంటి స్థలాలలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించా కోవటానికి ముగ్గులు పోశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా కాంగ్రెస్ పార్టీనాయకుడు ఆరుట్లమాజీసర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా కలిసి మాట్లాడుతూ అనాడు పెద ప్రజల కోసం స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీగరీబ్.హటావో నినాదంతో పేద ప్రజల కోసం ఇండ్లు నిర్మించి పంపిణీ చేశారు అన్నారు అదే బాటలో స్వర్గీయ మాజీముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గారి పాలనలోఅర్హులైన ప్రతిపెదకుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పెద ప్రజలనుఆదు కున్నాడుఅన్నారు నేడుఅదేబాటలోకాంగ్రెస్,పార్టీప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి పెద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లుమంజూరుఅ వుతున్నాయి అన్నారు ఇంక ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మరాజ్యంఇంటింటాసౌభాగ్యం కాంగ్రెస్ పార్టీ పాలన తెలంగాణ ప్రజలకుహాలనాఅనిఅన్నారు ఇబ్రహీంపట్నం



ఎమ్మెల్యేమల్,¯ ండ్డి,రంగారెడ్డి గారిసహకారంతోఅర్హులైన ప్రతి పెద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయిస్తాంఅన్నారు ఈ కార్యక్రమంలో, ఆరుట్ల మాజీ సర్పంచ్ ఆనంగల్ల యాదయ్య ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా దాసరమోని రమేష్ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్ కంబాల పల్లి బుగ్గ రాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ మార బుర్కమ్మ లక్ష్మణ్ నాయకులు అంతటి రాజు గౌడ్ మార సురేష్ బిర్ మల్లేష్ ప్రజా గళం దామర భూపాల్ తదితరులు పాల్గొన్నారు

# పంచరాజులు అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధించాలి




**తొ వ్వ ప్రతినిధి ఖమ్మం రూరల్ (జూలై 26):**
పంచరాజులన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తమ ఆశయమని, దీనికోసం వంశరాజ్ సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఇరిగెజ్జ మురళీకృష్ణ స్పష్టం చేశారు. స్థానిక నవరవికాసం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... "వంశరాజులు అనేక సంవత్సరాలుగా వివిధ రంగాల్లో వెనుకబడి ఉన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, ఆర్థిక రంగాలు మొదలైన వాటిలో వీరి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే వంశరాజుల సంక్షేమానికి రాష్ట్ర స్థాయిలో సమాఖ్య ఏర్పాటుచేసాం," అని తెలిపారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుంచి వంశ సమాజం కోఆర్డినేటర్గా జంగం నరసింహారావును, అలాగే రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్గా యువ నాయకుడు వైట్ ప్రెసిడెంట్గా ఎకగంగా నియమించారు. ఈ నియామకాలు అందరికీ హర్షం కలిగించాయి .మరియు, రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ ుา "యువత ముందుకు రావాలి. తమ సామాజిక స్థితిగతులను మెరుగుపరచుకోవడానికి చదువు, ఉపాధి, పాలక వ్యవస్థల్లో చురుగ్గా పాల్గొనాలి. సంక్షేమ కార్యక్రమాలు మాత్రమే కాకుండా రాజకీయాలలోనూ వంశరాజులు ప్రతినిధ్యం పొందేలా మనం కృషి చేయాలి," అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఖమ్మం, సత్తుపల్లి, కోనిజర్ల, మధిర, ఖిలా వరంగల్ ప్రాంతాల నుంచి అనేక మంది వంశరాజులు పాల్గొన్నారు. సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.ఇవే కాకుండా, త్వరలో వంశరాజుల రాష్ట్ర మహాసభ నిర్వహించే తీరును, కార్యక్రమ వివరాలను త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం.

# అర్హులైన పేదలకు రేషన్ కార్డ్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్**

**ఎర్రబెల్లి గూడెంలో రేషన్ కార్డులను లబ్ధిదారులకుఅందజేత**



తొవ్వ, నెల్లికుదురు, జులై 27
గ్రామంలోని అర్హులైన ప్రతి పేదవానికి రేషన్ కార్డును అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెంలో నూతనంగా మంజూరైన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు బొమ్మెర అశోక్ గౌడ్, బండారు మల్లయ్య లతో కలిసి రేషన్ కార్డులనులబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో భాగంగా పేదలకు రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కార్డు అందని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటే ప్రజలంతా ఉండాలని కోరారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన అశోక్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పనికేర ఉపేందర్ యాదవ్, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండెబోయిన మధు యాదవ్, ఎండి రషీద్, యువజన నాయకులు బూరుగు యాకయ్య గౌడ్, గొల్లపల్లి యాకయ్య గౌడ్, కసర బోయిన మురళి యాదవ్ పనికర నర్సమ్మ,, అనూష, మహిళలు కార్యకర్తలు తదితరులున్నారు.

## కాట్రపల్లి కేసముద్రం మండలం పాల్వాయి సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్



**తొవ్వ, కేసముద్రం ,జూలై 26:**
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి మృతుని భార్య పాల్వాయి సుజాత, కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎర్రం శెట్టి అశోక్,మునికుంట్ల కన్నయ్య, ఎదరబోయిన సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి,గుడ్ల శ్రీనివాస్,పుల్ల కరుణాకర్,శీలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రీనివాస్కు రూ.13వేల ఆర్థిక సహాయం అందించిన బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



తొవ్వ, కేసముద్రం,జూలై 26:కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా బండారు బ్రదర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీబీడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో రూ. 13 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు బండారు శివ శంకర్ చేతుల మీదుగా ఉప్పరపల్లిలో ఆదివారం చెక్కును శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్, కోశాధికారి బండారు వెంకటేశ్వర్లు, రమేష్, సతీష్, వెంకన్న, బుచ్చిరాములు, బ్రహ్మం, అనీల్, సారంగపాణి, కుమారస్వామి, గోపినాథ్, జగన్, గోవర్ధన్, చరణ్, శ్రవణ్, రాజ్ కుమార్, సంతోష్, తరుణ్, భువనేష్ పాల్గొన్నారు.

## క్రాంతి రోడ్ ట్రాన్స్పోర్ట్ రెగ్యులర్ పార్సెల్ సర్వీస్ ప్రారంభం



**తొవ్వ, కేసముద్రం, జూలై 27:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో సతీష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న క్రాంతి రోడ్ ట్రాన్స్పోర్ట్ రెగ్యులర్ పార్సెల్ సర్వీస్ ను ముఖ్యఅతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, అనంతరం అల్లం నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ అంచలంచెలుగా ఎదుగుతూ అన్ని రంగాల వారిని ఎంతో ఆదరిస్తూ వారు అనుకున్న లక్ష్యాలకు చేరుకునేలా కేసముద్రం మండలంలో వ్యవసాయ మార్కెట్ ఎంతో అభివృద్ధి చెందిందని ఎక్కడి వ్యాపారస్తులు చాలావరకు ట్రాన్స్పోర్ట్ ద్వారానే వ్యాపారాలు కొనసాగుతాయని అన్ని విధాల అనుకూలమైన ప్రాంతం అని వ్యాపార రంగాలతో సహా పబ్లిక్ సర్వీస్ లాంటి సేవలందించే ట్రాన్స్పోర్ట్ కార్యాలయాలు అభివృద్ధి చెందుతాయని అలాగే ఈ ప్రాంత వ్యాపారస్తులకు ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ అంచలంచెలుగా ఎదగాలని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్ రావుల మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల వసంత రావు,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్,తరాల సుధాకర్,పాపి రెడ్డి,చెన్నకేశవులు,ప్రవీణ్, జల్లంపల్లి శ్రీనివాస్,విజయ్ ,మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# 7 కోట్లు ఏమైనట్టు రోడ్డు పనులు ఎందుకు ఆగినట్లు

**3 ఏండ్లైన- మూడు గ్రామాలకు వెళ్లే రోడ్డు పూర్తికాలే**

**కళ్ళు లేని కబోదుల్ల వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు**

**నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**అధ్వాన్నంగాఎర్రబెల్లి గూడెం, కాచికల్, రామానుజాపురం గ్రామాలకు వెళ్లే రోడ్డు**



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 27**

కొత్త సీసాలో పాత సార అన్న సామెత లాగా ప్రభుత్వం ఏదైనా పని మాత్రం అలానే ఉంటుందని చెప్పకనే చెబుతున్న ప్రభుత్వ తీరు కాచికల్ క్రాస్ రోడ్డు నుంచి ఎర్రబెల్లి గూడెం వరకు రోడ్డు నిర్మాణ పనులను చూస్తే తేట తెల్లమవుతుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కాచీకల్ క్రాస్ రోడ్డు నుంచి ఎర్రబెల్లి గూడెం వరకు ఉన్న ఏడు కిలోమీటర్ల మేర తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం గాక గత పాలకులు పునర్నిర్మాణం చేపట్టడం కోసం గత ప్రభుత్వం సుమారు 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి 2023 సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు రోజు అప్పటి ఎమ్మెల్యే శంకర్ నాయక్ హడాహుడిగా శంకుస్థాపన చేశారు. తరువాత క్రమంలో ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల తర్వాత ప్రారంభం చేసి పనులు చేపడుతున్న క్రమంలో నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేశారో కానీ ఈ పనుల వల్లఉన్న రోడ్డు కాస్త పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో మండలంలోని ఎర్రబెల్లి గూడెం, కాచికల్, రామానుజాపురం గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం సమీప పట్టణాలైనా తొర్రూరు, మహబూబాబాద్ లకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఇటీవలే ఆసుపత్రికి వెళ్తున్న క్రమంలో రోడ్డు సరిగా లేక ఆసుపత్రికి చేరుకోలేక మార్గమధ్యంలోనే మృతి చెందిన దాఖలాలు కూడా లేకపోలేదు. ప్రస్తుత పరిస్థితిని ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ లకు పలుమార్లు స్థానిక నేతలు విన్నవించిన ఫలితం మాత్రం కనిపించకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా కేటాయించిన నిధులు ఏడు కోట్లు ఎటుపోయాయి రోడ్డు ఎందుకు నిర్మాణం జరగడం లేదనేది అంతుచిక్కని సమస్యగా నెలకొంది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకోని రోడ్డు నిర్మాణం జరపకపోతే వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు నేతలకు చుక్కలు చూపించడం ఖాయంగా కనిపిస్తుంది. పనులు చేపట్టకపోతే పార్టీలకతీతంగా ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గోవధ నుండి గోవును కాపాడిన విశ్వహిందూ పరిషత్

**గోవుని రక్షించుకుందాం- సనాతన ధర్మాన్ని కాపాడుదాం**

**విశ్వ హిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షుడు కంచు సురేందర్**



**తొవ్వ,కేసముద్రం, జూలై 27:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం అక్రమంగా గోవుని వధించబోతుంటే అడ్డుకొని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి పోలీసుల సహాయంతో గోవును రక్షించి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు తెలిపారు .ఈ అక్రమగోవధలను ఆపాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తూ ఇట్టి చర్యలకు పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. గోవు సంరక్షణలో పాల్గొన్న వారు విశ్వ హిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షుడు కంచు సురేందర్ ఉపాధ్యక్షుడు పడిడల కరుణాకర్, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ గుజ్జ శ్రీనివాసరావు, గోసంరక్షకులు ఓలం శ్రీనివాస్ రావు,ఉప్పునూతల రమేష్,గాంతి వెంకట్ రెడ్డి, ఉపేందర్, సంపత్ , వీరభద్ర చారి,చక్రధర్ గో సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం

**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 27**

ప్రభుత్వ అసైన్డ్ భూమి విప్పిస్తామని అమాయక రైతులను నమ్మపలికి డబ్బులు డిమాండ్ చేసి మోసం చేసినట్లు అధికారుల దృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కురవి తహసీల్దార్ కార్యాలయం నుండి ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరిక జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నేరడ గ్రామంలో ఉన్నటువంటి సర్వే నెంబర్ 545/1 ప్రభుత్వ భూమిని 1972లో నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం భూమి పంపిణి చేసింది. తదుపరి సమిష్టి వ్యవసాయ సహకారం సంఘమును తేదీ 2009 జనవరి 15న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసినది అని తెలియజేయునది. 2010 మార్చి 30న ఐదో విడతలో భూమి మీద సాగు చేస్తున్న వారికి అసైన్మెంట్ కమిటీని నిర్ధారించి ప్రభుత్వం తరఫున కేటాయించడం జరిగింది. సొసైటీ రద్దయినా కానీ కొంతమంది సొసైటీ పేరు చెప్పి సాగు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ పెద్దమనుషులమని చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. అమాయక రైతులను మోసం చేస్తూ డబ్బులు ఇది మా సొసైటీ భూమి అని నమ్మబలుకుతూ బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. చట్ట వ్యతిరేక పనులు చేస్తున్నట్టు ప్రభుత్వ దృష్టికి వచ్చినది. మాయమాటలు నమ్మి నేరడ గ్రామపంచాయతీ ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని, భూమి ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేసినట్లుగా ఎవరైనా మోసం చేసిన,




భూమిని అమ్మిన కొనుగోలు చేసిన పిఓటి యాక్ట్ 1977 ప్రకారం చట్టప్రకారం చర్యలు తీసుకోబడును, సొసైటీ పేరుతో పెద్ద మనిషిగా వ్యవహరించే వ్యక్తులు అసైన్డ్ భూమిని కొంతమంది నుండి కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే మండల మెజిస్ట్రేట్, తహసీల్దార్ కార్యాలయానికి తెలియజేయగలరని తెలపనైనది.

# ఏఎస్సై సదయ్యకు సన్మానం



**తొవ్వ,కేసముద్రం, జూలై 27:**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాంపల్లి సదయ్య ఇటీవల అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) గా పదోన్నతి మీరు అనే పద్యంలో ఆదివారం రూరల్ సిఐ సర్వయ్య రాంపెల్లి సదయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై గా పదోన్నతి పొందిన పట్ల ఎస్సై మురళీధర్ రాజ్, సెకండ్ ఎస్సై కరుణాకర్, ట్రైనీ ఎస్సై నరేష్, ఏఎస్సై ధర్మనాయక్ తో పాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.

# పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి - ఆదివారం పట్టణంలో పలు శుభకార్యాలకు హాజరయ్యారు**



**పెబ్బేరు**

వనపర్తి పట్టణంలోని దాచసులోచన కన్వెన్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన పెబ్బేరు పట్టణానికి చెందిన రెండో వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ కుమారుడి నిశ్చితార్థానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గార్లు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు2. వనపర్తి పట్టణం తిరుమలహిల్స్ నిర్వహించిన పెద్దమందడి ఐ సత్యా రెడ్డి గారి మనవరాలు తొట్లే కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు3. అనంతరం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శ్రీనివాస్ కవితల కూతురు సాయి మౌర్య నిశ్చితార్థానికి హాజరై వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారు నూతన జంటను ఆశీర్వదించారూకార్యక్రమంలో పెబ్బేరు పెద్దమందడి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**పెబ్బేరు**

పెబ్బేరు పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 2007బి08 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని నేటికీ 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతిలోని పూర్వ విద్యార్థులందరూ కలసి ఆదివారం పట్టణంలోని పిఎన్ఆర్ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరూ కలుసుకొని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకుని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు, ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2007 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకొని సంతోషాలను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, రాధారాణి, బాలరాజు, సూర్య కర్ణ, రాఘవేందర్ గౌడ్ కుమార్ మురళి, రాజేష్ గౌడ్, పూర్వ విద్యార్థులు రాజశేఖర్, వీరారెడ్డి, సురేష్, శ్రావణ్, రఘు, బాలరాజు, అశోక్, రాజు, మంజుల, తులసి, గౌరీ, వరలక్ష్మి, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ పెద్దవంగర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**పెద్ద వంగర జులై 27**

పెద్దవంగర మండలంలోని సాయి గార్డెన్‌లో లయన్స్ క్లబ్ పెద్దవంగర శాఖ ఆధ్వర్యంలో మూడవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డిహాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు..ఈ సందర్భంగా లయన్ తంగెళ్లపల్లి మల్లికార్జున చారి అధ్యక్షుడిగా, లయన్ రాపోలు శ్రీనివాస్ కార్యదర్శిగా, లయన్ యడవెల్లి మధుసూదన్ రెడ్డి కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీకి చెందిన ఇతర సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.లయన్స్ క్లబ్‌లు గతంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి గొప్ప సేవా ధ్యేయాన్ని చాటాయి. నూతన కమిటీ సైతం అదే బాటలో నడుచుకుంటూ ప్రజలకు




ఉపయుక్తమైన సేవా కార్యక్రమాలు చేపడతారని ఆశిస్తున్నాను. యువత సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిస్తాను అని పేర్కొన్నారు..కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# స్థానిక ఎలక్షన్ల సన్నాక సమావేశం

**టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు**



**తొర్రూరు జూలై 27**

తొర్రూర్ మండలం పోలేపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గ్రామ కో ఆర్డినేటర్ గంధం సతీష్ ఆధ్వర్యంలో పత్తేపురం ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ జాటోత్ రవి నాయక్ గారి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి సమావేశంలో గ్రామంలోని పలు సమస్యలు మరియు పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తండా సోమలింగం, తొర్రూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి శివరాత్రి అంజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది

# ఇందిరా పార్క్ వద్ద ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థుల మహా ధర్నా

## సొంత భవనాలు, మెస్ ఛార్జీలు, ఫీజు బకాయిల విడుదలకు పెద్ద ఎత్తున ఉద్యమం

హైదరాబాద్,జులై 27

రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టల్‌లలో ఉన్న విద్యార్థులు శనివారం ఇందిరా పార్క్ వద్ద భారీగా జమయ్యారు. సొంత హాస్టల్ భవనాల నిర్మాణం, మెస్ ఛార్జీల పెంపు, రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల వంటి కీలక డిమాండ్లతో మహా ధర్నా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలపగా, ప్రాంతమంతా విద్యార్థుల నినాదాలతో మార్మోగింది.ప్రస్తుతం బీసీ హాస్టళ్లు చాలా చోట్ల అద్దె భవనాల్లో నడుస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మెస్‌కు మంజూరవుతున్న నిధులు పెంచాలని, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని స్పష్టంగా డిమాండ్ చేశారు. హాస్టల్లో ఉన్న విద్యార్థుల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని అమ్మాయిలకు రూ.800, అబ్బాయిలకు రూ.600 చొప్పున పాకెట్ మనీ ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని విద్యార్థులు హెచ్చరించారు.ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణన్న గారు హాజరయ్యారు. బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆవేదన కలిగిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ఈ ధర్నాలో బీసీ నాయకులు పగ్గిళ్ల సతీష్, నీలం వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి

## - అధికారులతో వీడియో సమీక్ష సమావేశం - జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



ప్రజా వాయిస్, జులై 27 :

భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్ మినీ సమావేశమందిరంలో భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిల్వలు తదితర అంశాలపై అధికారులతో శనివారం వీడియో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా జిల్లా లో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో చెరువులు కుంటలు నిండి ఎక్కడైనా తూముల వద్ద కట్టల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే ముందుగానే ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారులు ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సిబ్బందికి తగు ఆదేశాలు జారీచేయాలని అన్నారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని అన్నారు . లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జహీరాబాద్ లోని నారింజ వాగు పూర్తి స్థాయి వరద హెచ్చు తగ్గుల వివరాలు అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయి లో ఆపద మిత్రులు వాలంటరీలను సిద్ధంచేయాలని అన్నారు . ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.పశునష్టం జరగకుండా రైతులుగా అవగాహన కల్పించాలని , పశువుల చెట్ల కింద లోతట్టు ప్రాంతాల్లో చెరువులను దగ్గరగాను కరెంటు స్తంభాలకు కట్టకుండా చర్యలు చేపట్టాలని అన్నారు . జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతుల్లో భరోసా కల్పించేలా అన్ని విక్రయ కేంద్రాల్లో స్టాక్ వివరాలతో కూడిన బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్ వివరించారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08455 276155 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, నీటిపారుదలశాఖ అధికారులు, పంచాయ తీరాజ్ శాఖ అధికారు లు,అగ్నిమాపక శాఖ అధికారులు, ఆర్డీఓలు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పత్తాలేని అంటూ వ్యాధుల కంట్రోల్ సెల్

- డయేరియా వ్యాధుల విజృంభన..
- అధిక సంఖ్యలో డయేరియాతో ఆసుపత్రుల పాలు ..
- ఎపిడమిక్ సెల్ ఉంటే 24 గంటలు వైద్య సేవలు..
- ఆదేశాలు ఉన్న ఏర్పాటు సున్న..
- జిల్లా వాసులకు అందని ఎమర్జెన్సీ వైద్య సేవలు..
- టోల్ ఫ్రీ నెంబర్ లేక అవస్థలు..





కామారెడ్డి,జులై 27 :

డయేరియా కంట్రోల్ సెల్ ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించే ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేయడం లేదు. వ్యాధులు విజృంభించి ఒక వైపు ప్రాణాలు పోతున్న కామారెడ్డి జిల్లా వాసులకు ఎమర్జెన్సీ అంటువ్యాధుల కంట్రోల్ వైద్య సేవలు అందడం లేదు. టోల్ ఫ్రీ నెంబర్ లేక లక్షలాది మంది జిల్లా వాసులు అవస్థలు పడుతున్నారు. 24 గంటలు అంటువ్యాధుల నియంత్రణ సెల్ ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించి తగు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్న ఏర్పాటు చేయడంలో జిల్లా అధికారులు విఫలమవుతున్నారు. ప్రజలు విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న 24 గంటలు ఎమర్జెన్సీ సేవలు అందించే ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేయక వాంతులు వీరేచనాలతో అనారోగ్యం పాలవుతున్నారు. గ్రామాలు పాఠశాలలు హాస్టల్లో గురుకులాలలో వాంతులు విరోచనాలతో ప్రాణాపాయం కలుగుతున్న డిఎంహెచ్వో కార్యాలయంలో ఏర్పాటు చేయాల్సిన ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేయకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో కలుషితనీరు ఆహారం తీసుకుని అధిక సంఖ్యలో ప్రజలు విద్యార్థులు వాంతులు విరేచనాలతో సతమతమవుతున్నారు. తాడ్వాయి మండలం దేమే కలాన్ గ్రామంలో డయేరియాతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో వాంతులు విరోచనాలు సోకి పలువురు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఎపిడమిక్ సెల్ అందుబాటులో ఉంటే వైద్య సేవలు 24 గంటలు అందించే అవకాశం ఉంటుంది. జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. డయేరియా కంట్రోల్ సెల్ లో ఒక డాక్టరు, ఏపీడమిలజిస్ట్, పలువురు పారామెడికల్ సిబ్బంది, సూపర్వైజర్లు, ఆరోగ్య సేవకులు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారు. అలాంటి వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో కనీసం ఆలోచన లేకపోవడంతో జిల్లా వాసులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ సెల్ ఏర్పాటు చేయడంలో జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ఓ ఇతర వైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా రోజు ఒకచోట వాంతులు విరేచనాలతో ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. మనుషులు డయేరియాతో వాంతులు విరోచనాలతో చనిపోతున్న అధికార గణం మొద్దు నిద్ర వీడడం లేదని జిల్లా వాసులు వాపోతున్నారు. వర్షాకాలంలో డిఎంహెచ్ఓ ఆఫీస్ లో ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేసి 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు ఉన్న నెలకొల్పడం లేదని విమర్శలు ఉన్నాయి. టోల్ ఫ్రీ నంబరు కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మండల కేంద్రాలలో ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అంటువ్యాధుల కంట్రోల్ కోసం రాపిడ్ రెస్పాన్స్ టీములు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని ఆదేశాలు ఉన్న కామారెడ్డి జిల్లాలో అమలు కావడం లేదని విమర్శలు వస్తున్నాయి. బోనాల పండుగలు గ్రామాలలో జాతరలు ఊర పండుగలు జరుగుతూ అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. డిఎంహెచ్వో కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఏపీడమలజిస్ట్, వైద్య అధికారులు ,ఆరోగ్య సేవకులు, సూపర్వైజర్లు, పారామెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేసి అంటువ్యాధులను కంట్రోల్ చేయాలని ప్రజల పిల్లల ప్రాణాలు కాపాడాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## కోరుట్ల పట్టణంలో ఎస్ఎస్ హెూం అప్లయన్స్ షాప్ ప్రారంభం



కోరుట్ల,జులై 27 :

కోరుట్ల పట్టణ ప్రధాన రహదారి హాజీపూర్ ఆఫ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ హెూమ్ అప్లైయన్స్ ఫ్యాక్టరీ అప్లై నూతన షాప్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి బ్రదర్స్ ను ఎస్ఎస్ హెూం అప్లయన్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, కార్యకర్తలు, ఎస్ఎస్ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం, నిర్లక్ష్యం వల్లే ఫుడ్ పాయిజన్లు

- మాజీ మంత్రి హరీష్ రావు
- 20 నెలల పాలనలో 100 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారు
- ఇంకెంత మంది పిల్లలు చనిపోతే నీ గుండె కరుగుతది రేవంత్ రెడ్డి - సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి ఫైర్



నాగర్ కర్నూల్,జులై 27 :

తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలపై జరుగుతున్న సంఘటనలపై సుమోటగా కేసు స్వీకరించాలని హ్యూమన్ రైట్స్ కమిషనర్,, హైకోర్టు చీఫ్ జస్టిస్ లను చేతులు జోడించి వేడుకుంటున్నామని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ చేతగానితనం,నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్లు జరుగుతున్నా యని మాజీ మంత్రి ఇంకా ఎంతమంది పిల్లలు చనిపోతే నీ గుండె కరుగుతుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 110 మంది విద్యార్థులను పరామర్శించారు.వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు తెలుసుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మొన్న నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి బాలుర కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. జగిత్యాలలో విషపూరిత ఆహారం తిని ఆసుపత్రి పాలయ్యారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆసుపత్రి పాలయ్యారు. హుజురాబాద్ బీసీ హాస్టల్లో పిల్లలను ఎలుకలు కొరకి ఆస్పత్రి పాలయ్యారు.రోజు ఏదో ఒక పేపర్ ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రి పాలైన విద్యార్థులు చనిపోయిన విద్యార్థులు అని చదవాల్సి వస్తుందనీ అన్నారు.రేవంత్ 20 నెలల పాలనలో 100 మంది గురుకుల పిల్లలు చనిపోయారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు వస్తున్నారని పిల్లలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తుంది. ఈ ప్రభుత్వమని విమర్శించారు.మేము పరామర్శించడానికి వస్తున్నామని తెలిసి అమ్మఒడి వాహనాల్లో పోలీసులను పెట్టి పిల్లలను ఆస్పత్రి నుంచి హాస్టల్ కు తీసుకువచ్చారు .కడుపునొప్పి తగ్గలేదని తెలిసిన తీసుకొచ్చారు. హాస్టల్ కు తీసుకు వచ్చి చెట్టు కింద వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఆ విద్యార్థులకు వచ్చింది.రేవంత్ రెడ్డి నీది రాతి గుండెనా ?ఇంకా ఎంతమంది పిల్లలు చనిపోతే నీ గుండె కరుగుతుంది.పిల్లల గురించి పట్టించుకోవా..? రాష్ట్రంలో రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నాయి. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు ఎందుకు భోజనం పెట్టడం లేదని ప్రశ్నించారు.గురుకులల్లో కలుషిత ఆహారం పెడితే సంబంధిత శాఖ అధికారులు జైలుకే వెళ్తారని అసెంబ్లీలో ప్రగల్బాలు పలకడం మేనా..? విద్యాశాఖ మంత్రి నీవే నీ సొంత జిల్లాలో విద్యార్థుల పరిస్థితి ఇలా ఉందిని సీఎం ఉద్దేశించి మాట్లాడారు.హైదరాబాదులో అందాల భామల పోటీలు పెడితే ఐదు సార్లు వెళ్లావు.ఇలాంటి పేద విద్యార్థులను ఎప్పుడైనా పరామర్శించావా అని సీఎంను ప్రశ్నించారు.కేసిఆర్ మీద అరసుడు తప్ప చేసేది. ఏమీ లేదు. ఇప్పటికైనా సీరియస్ గా తీసుకొని రివ్యూ పెట్టి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి. రాజకీయాలు పక్కన పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి.పిల్లల జీవితాలతో చెలగాటం ఆడకూడదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ఆగస్టు 10 భారత రాజ్యాంగ అవగాహన

# సదస్సును విజయవంతం చేద్దాం



కోరుట్ల,జులై 27 :

భారత రాజ్యాంగం దాని పూర్వాపరాలు అనే అంశంపై కోరుట్ల లో ఆగస్టు 10న సినారె కళాభవన్లో జగిత్యాల జిల్లా స్థాయి అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు దాన్ని విజయవంతం చేయాలని వామపక్ష, పూలే అంబేద్కర్, మైనారిటీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం సి ప్రభాకర్ భవన్లో జరిగిన సన్నాహక సమావేశంలో సదస్సు నిర్వహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కాపాడుకోవడంతో పాటు దాని ఫలాలు అన్ని వర్గాలకు అందాలని అలాగే విద్యార్థి దశ నుండే రాజ్యాంగం పై అవగాహన పెంచాలంటే విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగాన్ని చేర్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు కావున విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నిర్వహణ కమిటీ నాయకులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, సుతారి రాములు, చింత భూమేశ్వర్, ఎండి ఇలాయిస్ ఖాన్, రాసకొండ పెద్ద దేవయ్య, బెజ్జరపు ప్రెమ్ సాగర్, వెల్పుల ప్రమోద్, కాయితి శంకర్, కుంసం శంకర్, ఎల్ల పోశయ్య, ఎం డి సమీర్, గని, బండ్ల గంగాధర్,రాజం తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేటలో వాసవి క్లబ్ ఉచిత నేత్ర శిబిరం జయప్రదం

### 185 మందికి ఉచిత కంటి పరీక్షలు



కామారెడ్డి,జులై 27 :

కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం నాడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్ష శిబిరం విజయవంతం అయింది. అన్ని దానాల కంటే నేత్రదానం మిన్న అని నిర్వాహకులు ఈ సందర్భంగా సూచిస్తూ మొత్తం 185 మందికి ఉచిత కంటి పరీక్షలు చేపట్టగా 54 మందికి కంటి ఉచిత శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించామని వాసవి క్లబ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాశెట్టి నాగేశ్వర్ తెలిపారు. 54 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు సిద్దిపేట కృష్ణ సాయి ఐ హాస్పిటల్ లో చేపడుతామన్నారు. సిద్దిపేట కృష్ణ సాయి ఐ హాస్పిటల్ , సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో బీబీపేట డాక్టర్ బచ్చు కృష్ణమూర్తి, పెద్ది శ్రీపతి సహకారంతో ఉచిత శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత నేత్ర శిబిరానికి సహకరించిన డాక్టర్ కృష్ణమూర్తి శ్రీపతికి బిబి పేట వాసవి క్లబ్ ప్రతినిధులు శాలువా కప్పి సన్మానించారు. వైద్యులు గడిల విజయ్ కుమార్ కిరణ్ కుమార్ మురికి శ్రీనివాస్, సెంటర్ ఫర్ సైట్ నిర్వాహకులు హరీష్, వాసవి క్లబ్ అధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి రెడ్డిశెట్టి నాగభూషణం, మాజీ వాసవి డిప్యూటీ గవర్నర్ విశ్వ ప్రసాద్, అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్, నీల బైరయ్య గాంధారి సిద్ధరాములు, పెద్ది నాగేశ్వర్, హరిప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా!

- ఫుడ్ కాంట్రాక్టర్ ను సస్పెండ్ చేయాలి..
- స్వేరోస్ నాయకుల డిమాండ్



నాగర్ కర్నూల్,జులై 27 :

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 150 మందికి పైగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందనీ. విద్యార్థులను పరామర్శించిన నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకులు. అనంతరం విద్యార్థులను వారి ఆరోగ్య పరిస్థితి ఏలా ఉందని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు విషపూరితమైన భోజనం అందిస్తూ విద్యావ్యవస్థను నాశనం చేసే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ లో నిర్లక్ష్యం చేసిన అధికారులను సస్పెండ్ చేసి,గురుకులల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. నిరుపేద విద్యార్థుల జీవితాలతో ప్రాణాలతో చెలగాటం మాడొద్దని గురుకుల కాంట్రాక్ట్ సిబ్బంది నాసిరకం సరుకులతో ఆహారాన్ని అందిస్తున్నారని విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార అందించడంలో విఫలమవుతున్నారని 100% శాతానికి 50% శాతం కూడా నాణ్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వారిని అధికారులు పూర్తి దర్యాప్తు చేసి శిక్షించాలని స్వేరోస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు విష్ణు,జిల్లా జాయింట్ సెక్రెటరీ రాము, అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాము, మంతటి గోపి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం నిరుపేదలకు అన్నదానం

- నీలమ్మ 9వ వర్థంతి సందర్భంగా 2,000 మందికి భోజనం
- అన్నెపు ప్రభు సేవలను పొగిడిన సీపీఐ నేత పర్వతాలు

షాద్ నగర్,జులై 27 :




మాతృ ప్రేమ ను మించిన ప్రేమ, ఈ భూ మండలం లోనే లేదు అని నిలువెత్తు నిదర్శనంగా షాద్ నగర్ కు చెందిన అన్నెపు ప్రభు నిలిచారు.తన తల్లి నీలమ్మ 9వ వర్థంతి సందర్భంగా ప్రభు సోమవారం రోజు 2,000 మంది పేదలకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా పాల్గొని, అన్నదానానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు నిండిపోతున్న ఈ కాలంలో, తల్లిని జ్ఞాపకం చేసుకుంటూ సేవచేసే కొడుకు అరుదు. అన్యపు ప్రభు ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తుండటం ప్రశంసనీయం అని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న అన్నెపు ప్రభు, కార్మికుల సంక్షేమంతో పాటు సామాజిక సేవలోనూ అంకితభావం కనబరుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శులు నర్రగిరి నందిగామ, గడ్డం జంగయ్య, ఎస్. మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కార్మికులు పాల్గొన్నారు. సేవకార్యకర్తలుగా పాల్గొన్న వారు: ఎల్. అరుణ్, శ్రీనివాస్ చారి, నీరటి శ్రీనివాస్ ముదిరాజ్, దేవులపల్లి ఉదయ్ రాజ్, కావాలి మల్లేష్, శ్రీను నాయక్, పతేంగే ప్రశాంత్, సతీష్. కే శైలేందర్. జై మల్లేష్ తదితరులు.



# పట్టుచీరలో టాప్ యాంకర్..

## యూత్ మొత్తం ఫిదా

యాంకర్ అనసూయ రెండు తెలుగు రాష్ట్రాల్లో అందరికీ సుపరిచితురాలు. ముఖ్యంగా తన అందచందాలు ప్రదర్శించడంలో ఏ మాత్రం తగ్గకుండా యూత్ ను ఎప్పుడు తనవైపు తిప్పుకోవడంలో సిద్ధహస్తురాలు. 40 పదుల వయసులో కూడా బికినీలో భర్తతో బీచ్ లో దర్శనం ఇచ్చి ఓ సారి తన టాలెంట్ చూపించింది. తన అందాలను బయటకు ప్రదర్శించేందుకు ఎప్పుడూ ఉబలాటపడుతూ ఉంటుంది. అనసూయ గతంలో జబర్దస్త్ లో యాంకర్ గా చేసినప్పటి నుంచి ఇప్పుడు సినిమాల్లో బిజీ అయ్యే వరకు ఆమె తన గ్లామర్ డోస్ ను ఎక్కడ తగ్గించడం లేదు. రంగస్థలం సినిమా అనసూయ కెరీర్ ను సినిమా రంగంలో మరో స్థాయికి తీసుకెళ్లింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఎందుకంటే ఆమె చేసిన క్యారెక్టర్ బలం అంత హై లెవల్ లో ఉంది. దీంతో డైరెక్టర్ సుకుమార్ మరోసారి పుష్ప లో అవకాశమిచ్చారు. ఇక్కడ విలన్ భార్య గా తన పూర్తి స్థాయి నటనను బయటకు తీసింది. దీంతో ఆమెను పుష్ప 2 లో కొనసాగించారు. పుష్ప 2 మూవీ డిసెంబర్ 5న విడుదల కాబోతుంది. ఇందులో అనసూయ ప్రధాన పాత్రలో నటించినట్లు ఫిల్మ్ వర్గాల టాక్.సినిమాల సంగతి పక్కన పెడితే తాను ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ఏ డ్రెస్ వేసుకున్నా.. కొంచెం మోడల్ డ్రెస్ అయినా శారీ అయినా తన ఫ్యాన్స్ తో పంచుకుంటుంది. తన అందచందాలు అదిరిపోయేలా యూత్ ను ఆకట్టుకునేలా చేస్తుంది. తాజాగా ఇన్ స్టాగ్రాం వేదికగా పట్టుచీర, నెక్ లెస్ బ్లౌస్ తో తళుక్కున మెరిసింది. ఆమె పెట్టుకున్న డైమండ్ నెక్లెస్ కూడా ఎంతో కళను తీసుకొచ్చింది. పట్టుచీర ఫుల్ గా కట్టుకున్న బ్లౌజ్ వేసుకున్న విధానంతో యూత్ కిర్రెక్కిపోతున్నారు. అనసూయ అందుకే ఎప్పుడు తన టాలెంట్ ను దాచుకోదు పంచుతుందని కామెంట్స్ చేస్తున్నారు.



# ఆ చిరునవ్వు వెనుక ఏముంది?

ధనుష్ కథానాయకుడిగా, అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు హైబడ్జెట్‌లో నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉండగా, మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్‌ని ఇప్పటికే మొదలుపెట్టారు. ధనుష్, నాగార్జున, రష్మికల పాత్రలను వేరువేరు వీడియోలు, పోస్టర్ల ద్వారా పరిచయం చేశారు. ఈ ప్రచారచిత్రాల ద్వారా పాత్రల నేపథ్యాన్ని విభిన్నంగా ప్రెజెంట్ చేశారు. ఇదిలావుంటే.. ఈ నెల 15న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రష్మిక కొత్త పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ముంబై మహాసముద్రం బ్యాక్‌డ్రాప్‌లో అందమైన చిరునవ్వుతో రష్మికను ఈ పోస్టర్‌లో చూడొ చ్చు. అద్భుతమైన కథ, అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ సినిమా రూపొందుతున్నదనీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్న డ, హిందీ భాషల్లో రూపొందుతోన్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# కిస్సిక్ అంటూ కిర్రెక్కిస్తానంటున్న శ్రీలీల

'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావ..' పాట ఎంతటి హిట్ అయ్యిందో తెలిసిందే. ఒక్క పాటతో హీరోయిన్ స్థాయి క్రెడిబులిటీని కొట్టేసింది అందాల సమంత. త్వరలో 'పుష్ప 2' రాబోతున్నది. ఆనవాయితీ ప్రకారం తొలి పార్ట్‌లో ఉన్నట్టే ఈ మలి పార్ట్‌లోనూ ఓ ఐటమ్ నంబర్‌ని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చెయ్యడం కామన్. దాన్ని గ్రహించే 'పుష్ప 2'లో కూడా అదిరిపోయే ఐటమ్ సాంగ్‌ని ప్లాన్ చేశారు దర్శకుడు సుకుమార్. మరి ఈ సారి బన్నీతో అడుగు కలిపే తార ఎవరు? అనే విషయంపై ఇన్నాళ్లూ అటు మీడియాలో, ఇటు పరిశ్రమలో తర్జనభర్జనలు జరిగాయి. ఎట్టకేలకు ఈ పాటలో శ్రీలీల కనిపించనున్నట్టు తేటతెల్లమైపోయింది. రీసెంట్‌గా 'పుష్ప2' సెట్‌లో అల్లు అర్జున్, శ్రీలీల ఉన్న ఫొటో ఒకటి సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. దాంతో మైత్రీ మూవీమేకర్స్ వారు అధికారికంగా ఆ పాట వివరాలను శనివారం ఎక్స్(ట్విటర్) ద్వా రా తెలియజేశారు. ఇందులో 'కిస్సిక్..' అంటూ సాగే ఐటమ్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని వారు ఈ పోస్ట్‌లో వెల్లడించారు. గతంలో 'ఆహా' ఓటీటీకి సంబంధించిన ప్రకటనలో బన్నీ, శ్రీలీల కలిసి నటించారు. ఇప్పుడు 'పుష్ప2' కోసం మరోసారి ఇద్దరూ కలిసి నర్తించనున్నారు. ఇది బన్నీ ఫ్యాన్స్‌కు



# సాయి.. నిన్ను ఇష్టపడుతూనే ఉంటా.. నీ వర్క్ నాకెప్పుడూ నచ్చుతుంది: జ్యోతిక

సాయిపల్లవి అభిమాన నటి జ్యోతిక. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తపరిచింది కూడా. రీసెంట్‌గా సాయిపల్లవి కథానాయికగా నటించిన 'అమరన్' సినిమాను జ్యోతిక వీక్షించి.. సినిమాపై తన అభిప్రాయాన్ని ఇన్‌స్టా ద్వారా పంచుకున్నారు. దానిపై సాయిపల్లవి కూడా రియాక్టయ్యారు. దాంతో ఇన్‌స్టా వేదికగా వీరిద్దరి మధ్య ఆసక్తికరమైన చర్చ సాగింది. 'అమరన్' సినిమా అద్భుతంగా ఉంది.. ముఖ్యంగా ట్కక్లైమాక్స్‌లో సాయిపల్లవి యాక్టింగ్ సూపర్.' అని జ్యోతిక పోస్ట్ చేయగా.. దీనిపై సాయిపల్లవి స్పందిస్తూ 'మీ అభినందనలు నాకెంతో విలువైనవి. మీకు సినిమా నచ్చినందుకు ఆనందంగా ఉంది. మీరు 'అమరన్' చూస్తున్నారని టీమ్ ద్వారా తెలిసినప్పట్నుంచీ మీకు నచ్చుతుందో, లేదో అని కంగారు పడ్డాను.' అని పోస్ట్ చేసింది సాయిపల్లవి. ఈ పోస్ట్‌పై జ్యోతిక రిప్లయ్ ఇస్తూ.. 'సాయి.. నువ్వు గొప్ప నటివి. నీ వర్క్ నాకెప్పుడూ నచ్చుతుంది. ఎల్లప్పుడూ నిన్ను ఇష్టపడుతూనే ఉంటాను. ఆచీతూచి పాత్రల్ని ఎంచుకుంటావ్. వాటికి పూర్తి న్యాయం చేస్తావ్. అందుకే నువ్వు నాకెప్పుడూ స్పెషల్.' అన్నారు జ్యోతిక. ప్రస్తుతం ఈ పోస్టులు సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146